క్లుప్తంగా

రూ.4లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం


పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న సన్యాసినాయుడు

గుర్ల: మండలంలోని పున్నపురెడ్డిపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైఎస్సార్ సీపీ నాయకుడు పొట్నూరు సన్యాసినాయుడు సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రూ.4 లక్షల 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులతో ఈ పనులు చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. నాయకులు అప్పలనాయుడు, రామకృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

వరి విత్తనాల పంపిణీ


విత్తనాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే)లో రైతులకు జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి సోమవారం రాయితీపై వరివిత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. సర్పంచ్ గొటివాడ దాసు, వైఎస్సార్‌సీపీ నాయకులు నేతేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైల్ సందర్శన


రికార్డులు పరిశీలిస్తున్న న్యాయమూర్తి వాణి

శృంగవరపుకోట: పట్టణంలోని సబ్‌జైలును స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.వాణి సోమవారం సందర్శించారు. నిందితులకు కల్పిస్తున్న సౌకర్యాలను, రికార్డులను పరిశీలించారు. ఆర్థిక స్తోమత లేక న్యాయవాదులను పెట్టుకోలేని వారికి న్యాయసేవా కమిటీ నుంచి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే దుష్పరిణామాలు, సమస్యలను వివరించారు. ఆమె వెంట జైలు సిబ్బంది ఉన్నారు.

ఎమ్మార్పీకే విక్రయించాలి

మెరకముడిదాం: విత్తనాలు,ఎరువులు,పురుగు మందులను రైతులకు ఎమ్మార్పీకీ మించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని రాజాం వ్యవసాయశాఖ ఏడీ కె.చంద్రరావు హెచ్చరించారు. మండలంలో విత్తన, ఎరువుల దుకాణాల్లో ఏఓ జి.శ్రావణితో కలిసి సోమవారం తనిఖీలు చేశారు. రికార్డులు,స్టాకును పరిశీలించారు.విత్తనాలు,ఎరువులకు కృత్రిమ కొరత సృష్టించరాదని దుకాణాల యజమానులకు సూచించారు.

గడువులోగా సమస్యల పరిష్కారం

బొండపల్లి: 'స్పందన'లో వచ్చిన ప్రతి అర్జీకీ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా చలం నాయుడు మండల అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన'లో అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కనిమెరక గ్రామానికి సంబంధించిన చెత్తనుంచి సంపద తయార కేంద్రాన్ని రయింద్రాం గ్రామానికి సమీపంలో కాకుండా వేరే చోట నిర్మించేలా చూడాలని రయింద్రాం సర్పంచ్ ముదూనూరు శ్రీనివాసరాజు, గ్రామస్తులు ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ డి.ప్రసాదరావు, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని ఐతంవలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చీపురుపల్లి పట్టణానికి చెందిన ఆశయసంస్థ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు సోమవారం పంపిణీ చేశారు. ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ తమ సంస్థ తరఫున పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. హెచ్ఎం.రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఏపీఓగా జనార్దనరావు


జనార్దనరావు

కొత్తవలస: ఉపాధి హామీ పథకం మండల ఏపీఓగా యాళ్ల జనార్దనరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బొబ్బిలి మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇదివరకు ఇక్కడ ఏపీఓగా పనిచేసిన విజయలక్ష్మి ఎల్.కోట మండలానికి బదిలీ అయ్యారు. జనార్దనరావుకు ఉపాధి హామీ సిబ్బంది స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పాలన

- సచివాలయాల ద్వారా పారదర్శక సేవలు
- టీడీపీ హయాంలో అంతా లంచాల మయం
- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో
  – మంత్రి బొత్స సత్యనారాయణ


మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని, నిరంతరం ఆయన ప్రజల కోసమే పరితపిస్తుంటారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మెరకముడిదాం మండలంలోని ఉత్తరావల్లి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల ముంగిటకే సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాట చేసి అందులో పది మంది ఉద్యోగులతో పాటు ప్రతీ యాభై కుటుంబాలకు ఒక గ్రామ వలంటీర్‌ను నియమించారని చెప్పారు. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు గ్రామానికి బడి, గుడి లాంటి పవిత్ర ప్రదేశాలుగా మారాయన్నారు. గతంలో గ్రామాల్లో ప్రజలకు ఏదైనా అవసరమైతే మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని కానీ ప్రస్తుత ప్రభుత్వంలో వారి ఊరిలోనే సచివాలయానికి వెళితే సరిపోతుందని, అందుకనే అవి బడి, గుడిలా మారాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ప్రజలకు ప్రభుత్వ సేవలను అందజేస్తున్నట్లు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకుని సంక్షేమ పథకాలు ఇచ్చిన సంగతి గుర్తు చేశారు.


సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స, చిత్రంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

హామీల్లో 98 శాతం అమలు

2019 ఎన్నికల ముందు వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే అమలు చేయడం ప్రారంభించామని, ఇప్పటి కే 98 శాతం అమలు చేశామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడం ప్రభుత్వం గొప్పతనం అన్నారు. ఇంకా ఎవరైనా సమస్య లు ఎదుర్కొంటే వారి కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. జూలై 1 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎలాంటి సమస్యలు ఉన్నా ఇళ్లకు వచ్చే వలంటీర్, గృహసారథులు, సచివాలయ ఉద్యోగులకు తెలియజేయాలని, కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 అంశాల్లో మంజూరు చేసే ధ్రువపత్రాలకు లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవస రం లేదన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్వీ.రమణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడ్డి వేణు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్, వైస్ ఎంపీపీ తలచుట్ల హరి, సర్పంచ్ విజయ, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ, జెడ్ఆర్‌యూసీసీ మెంబర్ తాడేల ఉమ, డీఆర్ఓ ఎం.గణపతిరావు, డీపీఓ శ్రీధరరాజా, ఆర్డీఓ ఎం.అప్పారావు, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీఓ రత్నం, ఏఓ జి.శ్రావణితేజ, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితం చిత్తు


చీపురుపల్లి: మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలవిద్యార్థులు, ఎస్ఈబీ సీఐ ఉమామహేశ్వరరావు, సిబ్బంది

యువత, విద్యార్థులు మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని చీపురుపల్లి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎం.విజయరామేశ్వరి, గజపతినగరం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జి కనకలక్ష్మి, జిల్లా ఐసీటీసీ సెంటర్ల సూపర్ వైజర్ సాక్షి గోపాలరావు, ఎస్ఈబీ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సీఐలు, పోలీసులు సూచించారు. సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి, గజపతినగరం, శృంగవరపుకోట నియోజకవర్గాల్లోని పలు కళాశాలల్లో అవగాహన సదస్సులు, పట్టణాల్లో ర్యాలీలు నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను అధికారులు విద్యార్థులు, యువతకు వివరించారు. డ్రగ్స్ జోలికి పోబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయించినా, ఎవరైనా వినియోగించినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14500కు సమాచారం అందించాలని సూచించారు.

– చీపురుపల్లి/ గజపతినగరం/ గంట్యాడ / కొత్తవలస / శృంగవరపుకోట


గజపతినగరం: డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరిస్తున్న జడ్జి కనకలక్ష్మి


చీపురుపల్లి: చీపురుపల్లి కోర్టులో అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి విజయరామేశ్వరి


శృంగవరపుకోట: ఎస్.కోట దేవీ జంక్షన్‌లో ప్రచారం చేస్తున్న ఎస్ఈబీ సిబ్బంది, విద్యార్థులు


గజపతినగరం: విద్యార్థులతో కలిసి ర్యాలీ చేస్తున్న ఎస్ఈబీ సీఐ విజయలక్ష్మి, సిబ్బంది


కొత్తవలస : విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఈబీ సీఐ రాజేశ్వరి


గంట్యాడ: ర్యాలీ చేస్తున్న చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ సంస్థ సిబ్బంది

పరామర్శ

గజపతినగరం: సీనియర్ రాజకీయ నాయకుడు, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను గజపతినగరంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యతో కలిసి సోమవారం పరామర్శించారు. సన్యాసినాయుడు భార్య రామలక్ష్మితో పాటు కుమారులు భాస్కరరావు,రవి, శ్రీపతి నెహ్రూ, మనవడు డాక్టర్ జశ్వంత్‌నాయుడును ఓదార్చి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నారాయణమూర్తిరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బూడివెంకటరావు, నాయకులు బి.త్రినాథరావు, దొగ్గ దేవుడు బాబు, సత్యం, అప్పలనాయుడు, తహసీల్దార్ అరుణకుమారి తదితరులు ఉన్నారు.


సన్యాసినాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి బొత్స

అర్హతే ప్రామాణికం

శృంగవరపుకోట: అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట పట్టణంలోని మొండివీధి తదితర ప్రాంతాల్లో సోమవారం' గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబానికీ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. డీసీసీబీ చైర్మన్ వి.వి.చినరామునాయుడు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ ఎస్.రామలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, పట్టణపార్టీ అధ్యక్షుడు షేక్ రెహ్మాన్, పోతనాపల్లి, చామలాపల్లి, వెంకటరమణపేట సర్పంచ్‌లు వెంకటరావు, జుత్తాడ సూర్యారావు, మంచిన రామకోటి, పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పి.రామకృష్ణ, వార్డు సభ్యులు కె.భారతి, కె.ఈశ్వరి, చింతల సత్యవతి, బొబ్బిలి ఎర్నమ్మ, ఎస్.గణేష్, గనివాడ శ్రీను, పి.జగదీష్, ఎన్.శివ, కె.అప్పయ్య, ఎం.బుజ్జి, కె.పాల్‌కుమార్, ఎస్.నాగరాజు, సిహెచ్.రమణ, వై.రాంబాబు, వి.కృష్ణ పాల్గొన్నారు.


పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

మండల పరిషత్ ఏఓకు సన్మానం

బొండపల్లి: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఏఓగా పదోన్నతి పొందిన డి.వెంకటరమణను ఎంపీపీ చల్లా చలం నాయుడు, అధికారులు సోమవారం సన్మానించారు. తహసీల్దార్ డి.జి.ఎస్.ఎన్.ప్రసాద్,ఎంపీడీఓ వై.వి.రాజేంద్ర ప్రసాద్, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణరాజు పాల్గొన్నారు.


ఏఓను సత్కరిస్తున్న ఎంపీపీ చలం నాయుడు, అధికారులు

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

వేపాడ: కుమ్మపల్లి పంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి పార్వతిపై అందిన ఫిర్యాదుపై ఏపీడీ ఎస్.శారదాదేవి కుమ్మపల్లిలో వేతనదారులతో సోమవారం బహిరంగ విచారణ నిర్వహించారు. మస్తర్లు సరిగా వేయకపోవడం, కొందరికి వేతనాలు అందకపోవడం తదితర ఆరోపణలతో ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదుల వచ్చాయని ఏపీడీ తెలిపారు. విచారణ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందిస్తామని చెప్పారు.ఎంపీపీ సత్యవంతుడు, సర్పంచ్ అరుణ, ఏపీఓ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

బైక్ మెకానిక్‌ల వినతి

శృంగవరపుకోట: బైక్ మెకానిక్‌ల యూనియన్ సమావేశాలకు భవనం కోసం స్థలం కేటాయించాలని పట్టణానికి చెందిన బైక్‌మెకానిక్‌లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును కోరారు. సోమవారం ఆయనను క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలం కేటాయింపునకు కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. బైక్ మెకానిక్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అప్పారావు, చందు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరాఫరాకు అంతరాయం

బొండపల్లి: రాచకిండాం ఫీడర్ పరిధి గ్రామాలకు మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం కలగనుందని బొండపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈఈ ఆర్.శంకరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు సరి చేయడంతో పాటు, లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో పాటు, అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే పనుల నిమిత్తం విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. రాచకిండాం, కిండాం అగ్రహారం, కొండకిండాం, కనిమెరక, చామలవలస, రయింద్రాం తదితర గ్రామాలకు విద్యుత్ సరాఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గజపతినగరంలో...

గజపతినగరం: మండల కేంద్రంలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెంటాడ జంక్షన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతం, పురిటిపెంట న్యూకాలనీకి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. అలాగే గజపతినగరం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో విద్యుత్ లైన్ మార్పులు, మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో పోలీస్ స్టేషన్ సమీప ప్రాంతాలకు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సంక్షేమ పథకాలతో ప్రతీ ఇంటికి లబ్ధి


మహిళకు పథకాల బుక్ లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ రఘురాజు

- ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ రఘురాజు

గంట్యాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతోందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. మండలంలోని బుడతానపల్లి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మార్చేశారని, అమ్మఒడి పథకం, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద వంటి పథకాల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో ఎంతో మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇంజినీరింగ్, డాక్టర్లు వంటి పెద్ద చదువులు చదువుకోగలుగుతున్నారని అన్నారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, సర్పంచ్ అలమండ వాణి, ఎంపీటీసీ వర్రి అర్జునమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రంధి రాము, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నారాయణమూర్తిరాజు, లచ్చిరెడ్డి కృష్ణ, పి.నారాయణమూర్తి, పలువురు అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను పటిష్టంగా నిర్వహించాలి


జగనన్న సురక్ష సర్వేలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: ఇంటింటికీ వెళ్లి జల్లెడపట్టి మరీ ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని అధికారులు పటిష్టంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని వీరభద్రపురం గ్రామంలో ఎంపీడీఓ వై.పద్మజ, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సోమవారం చేపట్టి న 'జగనన్న సురక్ష' సర్వేను రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువ పత్రాలు అందజేయడం తో పాటు 'అదర్స్' ఆప్షన్ ద్వారా వారు చెప్పిన సమస్యలను నమోదు చేసుకొని పరిష్కరించాలన్నారు. ఎంపీడీఓ వై.పద్మజ,ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, సంతపాలెం ఎంపీటీసీ వెలగల రమణ, నాయకులు గేదెల త్రినాథమూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలపై అవగాహన


చీపురుపల్లిరూరల్:రామలింగాపురంలో అవగాహన కల్పిస్తున్న మండల నాయకులు


గజపతినగరం : సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ కిశోర్‌కుమార్


బొండపల్లి: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు తులసీరాం


దత్తిరాజేరు: మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు

చీపురుపల్లిరూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి, 11 రకాల ధ్రువపత్రాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, బెల్లాన వంశీకృష్ణ సూచించారు. రామలింగాపురం, రావివలస గ్రామాల్లో వలంటీర్లు,గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల తో సోమవారం సమావేశమై, జూలై 1 నుంచి నిర్వహించనున్న 'జగనన్న సురక్ష'పై అవగాహన కల్పించారు. స్థానిక నాయకులు పనస అప్పారావు, కొమ్ము చిరంజీవి, ఇప్పిలి రాము, పతివాడ రాజారావు, గెరిడి రామదాసు, ఇప్పిలి తిరుమల,సువ్వాడ అప్పలనాయుడు, మురళి పాల్గొన్నారు.

చినకాదలో...

దత్తిరాజేరు: మండలంలోని చినకాద గ్రామంలో వలంటీర్లు, గృహసారథులకు 'జగనన్న సురక్ష' పై జేసీఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్రుడు సోమవారం అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మురళీ, సన్యాసిరావు పాల్గొన్నారు.

గొట్లాంలో..

బొండపల్లి: గొట్లాం గ్రామ సచివాలయంలో సచివాలయ ఉద్యోగులతో పాటు,గ్రామ వలంటీర్లకు వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం, పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ అవగాహన కల్పించారు. జేసీఎస్ మండల కన్వీనర్ పల్లి రఘు, ఎంఎల్ఓ గొర్లె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు...

లక్కవరపుకోట: 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు మంగళవారం అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అతిథులుగా మండల ప్రత్యేక అధికారి ఎస్.శారదాదేవి, తహసీల్దార్ జి.ఆదిబాబు హాజరవుతారని పేర్కొన్నారు.

సమీక్ష

గజపతినగరం: వివిధ శాఖల అధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కిశోర్ కుమార్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని సూచించారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు.